# ఫలశ్రుతి

ఇంద్రగంటి జానకీబాల

సూరిబాబు యింట్లో అడుగుపెడుతుంటేనే అతని భార్య కమల ఎదురొచ్చి ''శ్రీలు ఫోను చేసింది.'' అంది.

''అలాగా- అంతా బానే వున్నారా- మధ్యాహ్నం అనుకున్నా చాలా రోజులైంది అది చేసి, నేనే రాత్రి వెళ్ళి ఐ.ఎస్.డి. కాల్ చేద్దామనుకున్నా.'' అంటూ బూట్లు విప్పుకోవడం మొదలుపెట్టాడు.

''వాళ్ళు వస్తున్నారు.'' అంది కమల.

''వెరీగుడ్- ఎప్పుడు?''

''అ

దంతా తీరిగ్గా చెప్తాను గానీ ముందు మీ అమ్మగార్ని మీ తమ్ముడింటికి పంపే ఏర్పాటు చూడండి.'' అంది కమల.

సూరిబాబులో వుత్సాహం ఒక్కసారి చల్లారినట్లయినా, పైకి కనిపించకుండా ''అది చూద్దాం గానీ, ఎప్పుడొస్తామని చెప్పింది-.''

కమల ముఖం కఠినంగా మారిపోయింది.

''నేనోమాట అంటుంటే మీరో మాట అంటారేవిఁటి'' అంది.

''నేనడిగిన దానికి సమాధానం చెప్పకుండా- వేరేదో చెప్తావేంటీ.''

అతని ఎదురు ప్రశ్న కమలలో చాలా కోపం తెప్పించింది. అతనికి భార్యని ఎదురు ప్రశ్న వేయడం జీవితంలో అరుదైన విషయం. అందుకే ఆమెకి కోపమొచ్చింది.

''ఈవిడగార్ని పంపిస్తేగానీ వాళ్ళెలా వస్తారు?'' అంది. దురుసుగా చేతులు తిప్పుతూ-

''ఏం? ఈవిడ ముఖం చూస్తే పాపమనీ నీగ్గానీ వాళ్ళు చెప్పారా, మాఁమ్మ వుంటే రానని శ్రీలు చెప్పిందా?'' అన్నాడు విసురుగా.

ఆమెగారిక్కడవుంటే చోటెలా సరిపోతుంది? ఇరవై నాలుగ్గంటలూ ఆమె మంచం వేసుకుని పడుకుంటే నాకు పరమ అసహ్యంగా వుంటుంది. ఛీ. ఛీ. కూతురూ, అల్లుడూ అమెరికా నుంచి వస్తున్నారన్న ఆనందం లేదు. సంతోషం లేదు. ఈ దరిద్రం వదిలే వరకూ నాకింతే.'' అంది కమల మరింత రవరవలాడిపోతూ-

సూరిబాబు నెమ్మదిగా భార్య దగ్గరకొచ్చి ''నీకు బుద్ధుందా? అంత గట్టిగా అరుస్తున్నావ్. ఆవిడ వింటే ఏమైనా బాగుంటుందా'' అన్నాడు.

''వింటే విననీయండి నాకేమైనా భయమా? ఇప్పుడు నన్నేం చేస్తుంది? పెట్టినంతకాలం నానా హింసలూ పెట్టింది. ఇప్పుడు నామోచితి కింద నీళ్ళు తాగి కుక్కలాపడి వుండాల్సిందే.'' అంటూ కమల రెచ్చిపోయింది.




సూరిబాబు గజగజలాడిపోయాడు తనింకొక్కమాట మాట్లాడినా పెద్ద యుద్ధమే అయిపోతుంది. అతను మాట్లాడకుండా బాత్‌రూంలోకెళ్ళిపోయాడు. ఆమెని ఎదిరించే శక్తి లేకపోవడానికి సవాలక్ష కారణాలున్నాయతనికి-!

ముఖం తుడుచుకుంటూ బయటకొస్తుంటే ఎదురుగా తల్లి.

''ఏమిట్రా అంటుంది మీ ఆవిడ?'' అంది ముసలావిడ సూరమ్మ.

''ఏదోలే- నీ సంగతి కాదు.''




అన్నాడు.

''ఆ.. ఆ.. అంటూ వినిపించక అవస్థపడి ''సరేలే శ్రీలు వస్తోందా?'' అంది.

సూరిబాబుకేం సమాధానం చెప్పాలో తోచలేదు. ఈ మహాతల్లికి ఏది వినిపిస్తుందో– ఏది వినిపించదో తెలీదు. ఆమెకిష్టమైనవి వినిపిస్తాయి. వద్దనుకున్నవి వినిపించనట్లు నటనా కార్యక్రమంలో నడుస్తాయి. ఏది నిజమో– ఏది అబద్ధమో చెప్పడం ఎవ్వరి తరమూ కాదు.

కమలకి కోపంతో ఒళ్ళు ఊగిపోయింది. బి.పి ఒక్కసారిగా తన్నేసినట్లు కళ్ళు తిరిగాయి. ఎవరైనా తన మాటకి ఎదురుచెప్తే సహించలేదు. ముఖ్యంగా మొగుడు. అత్త ముఖం చూస్తేనే అసహ్యం. తన కంఠంలో ప్రాణముండగా ఆమెని గుమ్మం తొక్కనివ్వకూడదనుకుంది. అనుకున్నవి అనుకున్నట్లు చేయలేకపోవడమే జీవితాల్లో అత్యంత సహజమైన విషయం. అది కమలకి కూడా మినహాయింపు లేకుండాపోయింది.

అయితే ఇప్పుడు ఎనభయ్యోపడిలో వున్న సూరమ్మ ఉత్తమోత్తమ సాధ్వీ కాదు, కుటుంబంలో రాజకీయాలు నడిపి కొడుకులకీ కోడళ్ళకీ మన శ్శాంతి లేకుండా చేసి, అత్తగారితో యుద్ధాలు చేసి మొగుడికి కాళ్ళల్లో వణుకు పుట్టించిన ఘనకీర్తి లేని మనిషీ కాదు. సుమారు నలభై ఏళ్ళ క్రితం, నలభైల వయస్సులో వున్న సూరమ్మ సూర్యకాంతంగా చలంత మాడేసిన మాట నిజం.

మన వ్యవస్థలో పెళ్ళి అనేది రెండు కుటుంబాల మధ్య స్నేహానికి బదులు శత్రుత్వాన్ని నెలకొల్పిన దాఖలాలే మనకి కనిపిస్తాయి. అత్తాకోడళ్ళు కొట్లాడుకోవడమే సహజమనీ– వియ్యపురాళ్ళు మూతివిరుపులతో ముషాణం ముఖాలతో మసులుకోవడమే సంప్రదాయమని గట్టిగా నమ్మి, దానికనుగుణంగా ప్రవర్తించటమే చేస్తూంటారు. అంతకు భిన్నంగా ఎవరూ ఆలోచించరు. ఒకవేళ ఎవరైనా ఆలోచించినా అదొక చేతకానితనంగా భావించి లోకువ చెయ్యడమే జరుగుతూ వుంటుంది.

అత్తగారికి యాభై ఏళ్ళుకూడా లేకుండానే చిన్న చిన్న పిల్లలు కోడళ్ళుగా ఆ యింటికి రావడం–, కొడుకులు కూడా స్వతంత్ర భావాలు, లోకజ్ఞానం లేకుండా తల్లిదండ్రుల చాటున, వారి నీడలో ఎదగడం వల్ల కొత్తగా వచ్చిన భార్య అభిప్రాయాలు, అలవాట్లు, ఇష్టాలు, ఆత్మగౌరవం అర్థం చేసుకునే ప్రయత్నం చేసేవారు కారు.

తల్లిమాట ప్రకారం ఆమెనొక పనిమనిషిగా, ఇంటిల్లిపాదికీ సేవలు చేసే దాసీగా, తనతో కాపురం చేసి పిల్లల్ని కనే యంత్రంగా గుర్తించేవారు. అత్తగారెప్పుడూ కోడల్ని ప్రేమగా, గౌరవంగా చూసేది కాదు. తన అధికారాన్ని, ఆధిపత్యాన్ని చూపించటం సహజంగా భావించేది. మనం తూలనాడి, ద్వేషం ప్రదర్శించి వాళ్ళు మనల్ని ప్రేమించాలి, గౌరవించాలి అని ఆశించటం అవివేకం. అలాంటి అవివేకమే కరుడుగట్టిపోయి, మన మధ్యతరగతి కుటుంబాలలో వుండిపోయింది. ఆనాటి రాక్షస అత్తలందరూ ఇప్పుడు ముసలి వాళ్ళయి, కోడళ్ళు పేట్టే గుప్పెడు మెతుకుల కోసం దేబురించాల్సిన స్థితికి చేరుకున్నారు. కొడుకులకు ముసలితల్లి మీద జాలి వున్నా ఆమె చేసిన అకృత్యాలకి ప్రత్యక్ష సాక్షులు వారే కావడంతో నోరు మెదపలేకపోతున్నారు. భార్య కాళ్ళుపట్టుకుని తల్లికి కాస్త అన్నం పెట్టమని వేడుకుంటున్నారు. కోడళ్ళు బెత్తం చేతబట్టుకుని వీలుంటే తల్లీకొడుకుల్ని యిద్దర్నీ గెంటెయ్యాలని కసిగా చూస్తున్నారు.

***

కమల బి.పీతో ఊగిపోతూ కుర్చీలో చతికిలబడింది. సూరిబాబు ఆమె పక్కనే కూర్చుంటూ ''ఇదిగో చూడూ! వెంటనే నారిగాడితో మాట్లాడి అమ్మని పంపేస్తాను. నువ్వు ఆవేశపడకు.'' అన్నాడు.

''మాట్లాడ్డం– గీట్లాడ్డం లేదు. వెంటనే వెళ్ళి దింపేసి రండి.'' అంది

''బొత్తిగా ఏం చెప్పకపోతే'' అంటూ నసిగాడు.

''చెప్పడం మొదలుపెడితే వాళ్ళ చిట్టా తెరుస్తారు. మీ నారిగాడికి నడుం నొప్పి, వాళ్ళావిడకి ఇంకెక్కడో నొప్పి–, కూతురికి వేవిళ్ళు కోడలికి కాళ్ళ నొప్పులు–, కొడుక్కి ఊపిరాడనిపనీ...'' అంటూ ఆయాసపడింది కమల.

ఈ గొడవకి అక్కడికొచ్చిన సూరమ్మ వచ్చిన మనిషి వూరికే వుండక ''మరి వాళ్ళ పరిస్థితులెలా వున్నాయో'' అంటూ దీర్ఘం తీసింది.

అంతే– ఇంక కమలనీ, ఆమె మాటల్నీ ఆపడం ఎవరి తరమూ కాకుండా పోయింది. దులిపి దులిపి వదిలిపెట్టింది. అత్తతో బాటుగా మొగుడ్ని కూడా కలిపి ఎప్పట్నించో వున్న అక్కసు వెళ్ళగక్కింది.

సూరిబాబు శూన్యంలోకి చూస్తూండిపోయాడు. సూరమ్మ వెంటనే తనకి చెముడు కదాని నిర్ణయించుకుని–

వినియు విననియట్లు కూర్చుండిపోయింది.

***

సరిగ్గా తన పద్ధెనిమిదో ఏట కమల పెద్దకోడలి హోదాలో ఉమ్మడి కుటుంబంలోకి కుడికాలు పెట్టి ప్రవేశించింది. మామగారింకా కోర్టులో హెడ్‌గుమాస్తాగా వుద్యోగంలో వున్నారు. భర్త ఊళ్ళో హైస్కూల్లో బి. ఇడి టీచర్– ఇద్దరు మరుదులు, ఒక ఆడబడుచు– అత్తగారి అత్తగారు. వెరసి గంపెడు సంసారం–. బోలెడు చాకిరీ– పడుచు అత్తగారు,– డెబ్భై ఏళ్ళు పైబడినా ఆడభీముడిలా పనిచేసే అమ్మమ్మగార్ని చూసి, పిల్ల పనిపాటల విషయంలో ఇబ్బంది పడదులే అని కమల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే డెబ్భైఏళ్ళు దాటినా ఇంకా కోడల్ని హింసించటంలో సరదా తీరని పార్వతమ్మ– కొత్తగా వచ్చిన కోడలుపిల్లని కొరుక్కుతిందామనే సూర్యకాంతమ్మ వాళ్ళావిళ్ళ ప్రజ్ఞాపాటవాల్ని చూపించటం మొదలుపెట్టారు.

ఉదయం తీసుకొచ్చి దింపిన అన్నయ్య మళ్ళీ మధ్యాహ్నం బండికి వెళ్ళిపోయాడు. కమల మనసు వంటరిగా బిక్కుబిక్కుమంది.

సాయంత్రం నువ్వు వంట చెయ్యి కమలా' అంటూ అత్తగారు ఆజ్ఞ జారీ చేసింది. కమల భయంగానే 'సరే'నంది.

అంతమందికి అన్నం వండి గిన్నె దింపుతుంటే చేతులు వణికాయి. సరిపడినంత కూర తరిగే సరికి చేతులు నొప్పులు పెట్టేశాయి. రోటి దగ్గర కూర్చుని అర్ధశేరు కందిపప్పు పచ్చడి రుబ్బేసరికి జబ్బలు లాగేశాయి. ఇంట్లో పనిచెయ్యడం అలవాటున్నా, ఇంతపని మీద పడేసరికి బెంబేలు పడిపోయింది కమల.

రాత్రి తప్ప భర్తతో మాట్లాడే వీలుండదు. అప్పుడు తను తన ధ్యాసలో సరసాలు, సరదాలు మొదలుపెడతాడు.

నాలుగురోజులు గడిచేసరికి కమలకి కళ్ళల్లోకి వచ్చాయి ప్రాణాలే. భీముడులాంటి అమ్మమ్మగారు గానీ, భూతకి లాంటి అత్తగారు గానీ కమలమీద జాలిపడలేదు.

పొద్దున్న వంటపనంతా ముసలావిడ చేసి పారేస్తుంది. రాత్రి కొత్తకోడలు చేతులు కాల్చుకుంటూ, కాళ్ళీడ్చుకుంటూ చేస్తుంది. మధ్యనున్న పడుచత్తగారు మొగుడు రాగానే ఆయన పడక్కుర్చీలో కూర్చుంటే కాళ్ళ దగ్గర కాళ్ళు చాపుకుని కూర్చుని వాళ్ళమీదా వీళ్ళమీదా చాడీలు, నేరాలు చెప్తూ ఎకసెక్కాలు పోతూ, అందర్నీ ఎగతాళి చేస్తూ గంటలు గంటలు కాలక్షేపం చేస్తుంది. పాపం! ఆ మగమహారాజు కూడా ఒక్కసారి ఇంట్లో పరిస్థితి తిలకించటంగానీ, భార్యకు కర్తవ్య బోధ చెయ్యడం గానీ చేసి ఎరుగడు. మగపిల్లాడ్ని కన్నతల్లి కోడలొచ్చాక సుఖ

పడటంగా అభివర్ణించే మూర్ఖ సమాజానికి అతను ప్రతీక. ఆడబడుచు ఇంటిపని ముట్టదు. అదేమంటే ''దానిపెళ్ళయి అది వెళ్ళిపోతే అక్కడ చాకిరీ ఎలాగూ తప్పదు.''- అని న్యాయం.

మరుదులిద్దరూ మగపిల్లలు. అన్నాలు తిని కంచాల్లో చేతులు కడుక్కుని లేవడానికి సర్వహక్కులూ వున్నవారు. ఇంక మొగుడు మొగుడే- మామగారికి మర్యాదా, అత్తగారికి అణకువ- అమ్మగారికి పాదసేవ-, సహజ విషయాలైపోయాయి. ఇంత కష్టపడి పనిచేసినా కమలకి చివరికి మిగిలేవి అవమానం – కన్నీళ్ళే-. చేసిన ప్రతీపనికీ వంకపెట్టడం- సాధించటం.

''ఆడపిల్లకి పనిరాకుండా ఎలా పెంచారమ్మా'' అంటూ పుట్టింటివారిని ఆడిపోసుకోవడం. – కళ్ళనీళ్ళుపెట్టుకుంటే –

''ఏమంత కష్టమొచ్చిందీ... ఇంట్లో పని నువ్వే చేసుకుంటున్నావా.. లోకంలో అందరూ చేసుకోవడం లేదూ-, అత్తమామలకింత వండిపెట్టడానికి ఎందుకలా ఏడ్చి చచ్చిపోతావ్' అంటూ మొదలుపెట్టి సూర్యకాంతమ్మ కోడలికాళ్ళకింద నిప్పులు పోసేది. ముసలావిడకీ, ఈ అత్తగారికీ మధ్య నడిచే రాజకీయాల మధ్య కమల నలుసులా నలిగిపోయేది.

మూడునెలలు తర్వాత పుట్టింటికెళ్ళిన కమలని చూసి అంతా ముక్కు మీద వేలేసుకున్నారు. ముద్దబంతి పువ్వులా అత్తారింటికెళ్ళిన కమల ముళ్ళకంపలా, ఎముకలపోగులా తయారై వచ్చేసరికి కమల తల్లి రాద్ధాంతం చేసింది. కానీ ఏం చేయగలదు? మళ్ళీ మాట్లాడితే కూతురి కాపురం. చేసేది లేక తిరిగి పంపిస్తూ తనే వెళ్ళి వియ్యపురాలి చేతులు పట్టుకుని బతిమాలి పిల్లని కాస్త జాగ్రత్తగా చూడమంది. అంతే! సూర్యకాంతమ్మ తారాజువ్వలా లేచింది.

''ముప్పొద్దులా కంచెడేసి అన్నం తింటూనే వుంది. పని చేయించకుండా కూర్చోబెట్టడానికి మేం మహారాజులం కాదు. మామూలు సంసారులం.'' అంటూ తెగేసి చెప్పి మర్యాద లేకుండా సాగనంపింది. కమల మనసులో ఆనాడు పడిన గాయం అలాగే పచ్చిగా వుండిపోయింది.

కమల రెండో పురిటి సమయానికి ఆమె తల్లి జబ్బుచేసి చనిపోవడంతో, పురిటికి పుట్టింటికెళ్ళే అవకాశం లేకపోయింది. అప్పుడు కమల పడరాని పాట్లుపడింది.

అప్పుడే రెండో కోడలు విమల ఆ యింట్లో అడుగుపెట్టింది. అయితే మొదట్నించీ మరిది వుద్యోగం వేరే వూళ్ళో అవడంతో అతను పదిరోజుల్లో భార్యని తన వుద్యోగం వూరు తీసుకెళ్ళిపోయాడు. ఆ వున్న పదిరోజులు సూర్యకాంతమ్మ విమలకి కాఫీ దగ్గర నుంచీ అందించి అపురూపంగా చూసింది. ఆవిధంగా ఆమెందుకు ప్రవర్తించి కమలను బాధించిందో ఎంత ఆలోచించినా ఎవ్వరికీ అంతుపట్టదు. ఉద్యోగస్తురాలైన కోడలి మీద మోజు అంటూ కొందరు చెవులు కొరుక్కున్నారు.

సూరిబాబు తన పెద్దకొడుకు. అతను తన చెప్పుచేతల్లో వుండాలనేది ఆమె మూర్ఖపుకోరిక. చిన్నప్పటినుంచీ ఏ లాగూ- ఏ చొక్కా వేసుకోవాలో-, క్రాపు ఎలా దువ్వుకోవాలో ఆమే చెప్తూండేది. అతను గంగిరెద్దులా తలాడించి అలాగే చేసేవాడు. ఎప్పుడూ నీకేంతెలీదు అని మొదలు పెట్టేది.- తన కొడుకుని తనే నడిపించాలి. అది తన హక్కు అనుకునేది. అప్పుడే అతను తన అధీనంలో వుంటాడని భావించేది.

కమలకి రెండోపురిటిలో ఆడపిల్ల పుట్టింది. ఆమె బలం లేక చాలా జబ్బుపడిపోయింది. లేవలేని సమయంలో కూడా అత్తగారితో గొడవలు తప్పలేదు. హై బి.పీ వచ్చేసేది. డాక్టరు ప్రశాంతంగా విశ్రాంతిగా వుండాలని చెప్పేవాడు-.

అన్నీ ప్రత్యక్షంగా చూసిన సూరిబాబు వేరే యిల్లు చూసుకుని కాపురం మార్చేశాడు. సూరమ్మ గుక్క తిప్పుకోలేకపోయింది. కొడుకుని నానా శాపనార్థాలు పెట్టింది. కోడలు తన కొడుకుని మార్చేసిందని ఆడిపోసుకుంది. ఆ విధంగా విడిపోయిన కమల మరింక అత్తముఖం చూడకూడదని ప్రతిజ్ఞ తీసుకుంది. ఆ తర్వాత సూరమ్మ రావడం గురించి ప్రసక్తి వస్తే గొడవ చేసి, జుట్టు విరబోసుకుని రోడ్డున పడేది. సూరిబాబు భయపడి వూరుకునేవాడు.

పిల్లల పెళ్ళిళ్ళకి, గృహప్రవేశాలకి అత్తమామలు వచ్చి నిలబడి వెళ్ళిపోయేలా ఖాయిదా చేసింది కమల. సూరమ్మ కూడా టస్సాగా కాళ్ళూపుకుంటూ కూర్చుని, మెళ్ళో గొలుసులు సవరించుకుంటూ కాలక్షేపం చేసి వెళ్ళిపోయేది.

అకస్మాత్తుగా తండ్రి గుండెపోటుతో చనిపోవడంతో ఈ తల్లి ఎవరి దగ్గరుండాలనే ప్రశ్నవచ్చింది. సంప్రదాయ ప్రకారం ఆమె ఒక్కత్తీ వుండే ప్రసక్తి లేదు.

రెండోవాడి పెళ్ళామూ వుద్యోగస్తురాలు – మూడోవాడీ దేశంలోనే లేడు. ఈ ముసలావిడ్ని అమెరికా తీసుకెళ్ళే ప్రశ్నేలేదు. ఇక్కడున్న ఇద్దరూ ఆమెని పంచుకోవాలి. కానీ కమల చాలా ప్రతిఘటించింది. తన దగ్గర వుండటానికి వీలేదని



# వంట నేర్చుకుంటున్నా

**అ**సలు వంటావార్పు చేతకాని ఆడదీ ఆడదేనా. పెళ్ళయ్యే నాటికి వంటలు చెయ్యడంలో మంచి నేర్పరితనం సంపాదించాలి. రుచికరమైన పదార్థాలు భర్తకు చేసిపెడితే అసలు భార్యను ఎప్పుడూ మరచిపోకూడదు.. ఈ మాటలంటూన్నది ఎవరూ అంటే బిపాషాబసు. సెక్స్‌బాంబ్‌గా చెప్పుకునే ఆమె ఇప్పుడు వంట నేర్చుకోవాలని తపన పడుతోంది. అంతేకాదు పుట్టింటి మీద బాగా మమకారం వుంది. అందుకే తన బర్త్‌డేని అదేపనిగా కోల్‌కటాకు వెళ్లి చేసుకుంది. బర్త్‌డే పార్టీలో కొన్ని స్వయం పాకాలు చేశానని చెబుతోంది. ఇంతకీ వంటలెందుకు నేర్చుకోవాలనిపించిందోనని తరచి చూస్తే, త్వరలో జాన్‌ను పెళ్లిచేసుకుంటుందేమో అనిపించింది.




చెప్పింది.

నేను చచ్చిపోయినా ఆవిఁడ నా గుమ్మం తొక్క డానికి వీల్లేదని కేకలుపెట్టి చెప్పింది.

ఎంత దెబ్బలాడుకున్నా పెద్దకొడుకు దగ్గర తన స్థానం పదిలం అనుకున్న సూరమ్మ ఖంగుతింది. మొత్తానికి మూడురోజుల సుదీర్ఘ చర్చలు తరువాత ఆమె రెండో కొడుకు నారాయణరావు దగ్గరుండేలా తీర్మానించారు. నెమ్మది మీద కొన్నాళ్ళు పెద్ద కొడుకూ భరిస్తాడనే అవగాహనకొచ్చారు.

పెద్దకోడలు వల్ల తిన్న ఎదురుదెబ్బ సూర్యకాంత మ్మలో ఎలాంటి మార్పునూ తీసుకొచ్చిన సూచన లేవీ కనిపించలేదు ఎవ్వరికీ.–

నారాయణరావుతో వాళ్ళింటికెళ్ళిన ఆమె అత్త గారి హోదాలోనే కూర్చునేది గానీ పనిపాటల్లోసా యంగా వుండేదికాదు. బయట వుద్యోగం చేసి వచ్చిన విమలే ఇంటిపనంతా చేసుకోవాల్సి వచ్చేది. ఏమైనా అంటే–

''నువ్వెలా చేసుకుంటావో నాకు తెలీదు–''

''నువ్వెన్ని బియ్యం పోస్తావో నాకేం తెల్సు–.''

పొద్దున్న వండినవి తినరేమోనని పనిమనిషికి యిచ్చేశా– నాకేం తెలుసు?'' అంటూ సాగదీసేది. పనిమాత్రం జరిగేది కాదు.

తల్లి పెద్దతలనొప్పిగా తయారైంది నారాయణరా వుకి. ప్రతీవాళ్ళు ముసలి తల్లిదండ్రుల్ని పిల్లలు చూడటం లేదనీ, వృద్ధాశ్రమాల దుష్టసంస్కృతి మనకీ వచ్చిందనీ ఈ మధ్య తెగ బాధపడిపోతు న్నారు.

తల్లులు కొడుకుల్ని వారి బ్రతుకు వారిని బ్రతకని వ్వకుండా అన్నీ తామే నిర్దేసిస్తామంటారు. సంసారం చేయడం దగ్గర్నించి, సామాను కొనడం వరకూ అంతా అత్త పెత్తనం సాగాలంటారు. కోడళ్ళు సహజంగా వ్యతిరేకిస్తారు. అసలు అత్తల్ని ఇంట్లో వుండనిస్తే ఇల్లు నరకం చేసే ఎనభై తొంభై ఏళ్ళ అత్త లున్నారంటే ఆశ్చర్యం లేదు. పెట్టినదేదో తిని హాయిగా, విశ్రాంతిగా కృష్ణా, రామా అని కాకపోతే ఏఎన్ఆర్ ఎన్‌టిఆర్ అనుకుంటూ గడిపేసినా ఎవ్వరూ పట్టించుకోరు. అత్తలలా వుండరు. కొడుకు లతో పార్టీకడతారు– ఒకవేళ కోడలికి కోడలొస్తే ఆమెను అత్తగారి మీదకి ఉసికొల్పుతారు. ముసలి అత్తలతో వేగలేక అనారోగ్యవంతులై ముఖాలలో కళ లేకుండా, చిన్న వయసులోనే బి.పీలు, షుగర్లు వచ్చి, ఓపిక నశించి, కసితో కతుకుతలాడిపోతూ బతుకుతున్న కోడళ్ళు అడుగడుగునా కనిపిస్తారు. వృద్ధాప్యంలో అత్తల దైన్యస్థితి ఎంత బాధాకరమో నడివయస్సులో అత్తగారి, భర్త ఆధిపత్యానికి నరకం అనుభవించే కోడళ్ళ స్థితి కూడా అంతే బాధాకరం.

***

ఉదయం ఆరుగంటల సమయంలో సూరిబాబు తల్లిని ఆటోలో తీసుకొచ్చి, ఒక కుర్చీలో కూర్చుండ బెట్టి మనుషులతో మోయించుకొచ్చి ఇంట్లో దింపు తుంటే నారాయణ ఆశ్చర్యంగా ఆందోళనగా చూస్తూ ''అదేమిటీ'' అన్నాడు.

''రాత్రి బాత్‌రూంలో పడింది.'' అన్నాడు అన్న గారు నెమ్మదిగా–

''అయితే డాక్టర్‌కి....'' అని ఇంకా ఏదో చెప్పబో తుంటే

''అవన్నీ చూడాలిరా'' అంటూ ''నే వస్తాను'' అని వెళ్ళిపోయాడు.

విమల నిశ్చేష్టురాలైంది. సూరమ్మ పెద్దగా మూలుగుతోంది.–

''ఇదే మనింట్లో ఆమె పడిపోతే మనం తీసుకు వాళ్ళింట్లో దింపితే వాళ్ళూరుకుంటారా'' అంటూ అరిచింది విమల–

అమ్మో! వదిన మీదపడి పీకేస్తుంది.'' అనుకు న్నాడు నారాయణ.

సూరమ్మ గట్టిగా ''నారాయణా'' అంది– అతను తల్లి దగ్గరకెళ్ళి ''ఏమ్మా? ఏం కావాలి? ఎలా వుంది? '' అన్నాడు.

''నాకు భయంగా వుందిరా! నేను మళ్ళీ నలుగు రిలో తిరుగుతానా నేను కోలుకుంటానా– నేను బతు కుతానా'' అంటూ బొటబొటా కన్నీరు కార్చింది.

తల్లి స్థితి చూసి కరిగిపోయాడు నారాయణ. ఆమెకిప్పుడు ఎనభై ఎనిమిదేళ్ళు–

''భయపడకమ్మా! నీకు తగ్గిపోతుందిలే.'' అని ధైర్యం చెప్పాడు.

''ఒరే నారాయణా! నేను చచ్చిపోకుండా కాపాడ మని దేవుడ్ని ప్రార్థించునాయనా! నాకోసం ప్రార్థన చెయ్యినాయనా..– చచ్చిపోతానేమోనని భయంగా వుందిరా– నాయనా'' ఆమె ఇంకా అవే మాటలు మాట్లాడుతూనే వుంది. నారాయణ ఆమెవైపు నిశి తంగా, నిశ్శబ్దంగా చూస్తూండిపోయాడు. అతని పక్కనే విమల నోరు తెరిచి ఆశ్చర్యంగా నిలబడిపో యింది.

***

మూడోరోజుకి మధుసూదన్ అమెరికా నుంచి అనుకోకుండా ఊడిపడ్డాడు. వస్తూనే భార్యాభర్తలి ద్దరూ అపురూప నటనా కార్యక్రమం నడిపారు.

మధు తల విపరీతంగా ఊపేస్తూ– మాతృత్వం గురించి, అమ్మతనం గురించీ భారతీయ కుటుంబ వ్యవస్థ గురించి, తల్లుల గొప్పతనం గురించి పిల్లల ప్రేమానురాగాల గురించి పెద్ద వుపన్యాసమే దంచాడు.

''ఎంత డబ్బు ఖర్చయినా సరే అమ్మకి గొప్ప వైద్యం జరగాలి.''

''నా మాతృమూర్తి నూరేళ్ళు బతకాలి.'' అంటూ ఆవేశంతో ఊగిపోయాడు.

''అమ్మా! నీకు ఇరవైనాలుగ్గంటలూ సేవ చేసేందుకు మనిషిని పెడ్తాను.'' అన్నాడు.

మూడోకోడలు అత్తగారి చేతులు బాగున్నా కూడా వినిపించుకోకుండా గిన్నెలో అన్నం కలుపు కొచ్చి, చెంచాతో అమెరికన్ పద్ధతిలో తినిపించి మదర్ థెరిసాకి మారు పేరుగా నిలిచిందొక క్షణం. అంతా ఆశ్చర్యపోయారు.–.

వాళ్ళ ధైర్యం ఒక్కటే– ఆ ముసలావిడ్ని చూడవ లసిన బాధ్యత గానీ ఆమెకి సేవ చేయాల్సిన స్థితి గానీ, ఆమె మలమూత్రాలు పారబోయాల్సిన దురవస్థగానీ వాళ్ళకి లేదు– ఆ ధైర్యం ఎంతైనా నటించేలా చేస్తుంది.

మూడోకొడుకు మాటలు, ముద్దుల కోడలి చేష్టలు సూరమ్మకి స్వర్గం దిగి వచ్చిన భావన కలి గించాయి.

''అమ్మకిలా వుండాలి. అలా వుండాలి. పాపం!పె ద్దదిరా ముసలిదిరా'' అని ఆమెని ముద్దుచేశారు.

చివరిగా వెళ్తూ మధు ''అమ్మా! నీ పాదపద్మాలు ఇలా యివ్వు నమస్కరించుకుంటాను.'' అన్నాడు.

వాళ్ళు వెళ్ళాక ముసలావిడ మురుపు అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. అసలు సంగతి తర్వాత తెలిసింది. వారు పిల్లలకి ఇండియాలో వున్న అద్భు తాలు చూపించుదామనుకున్న కార్యక్రమం వేసుకు న్నారు. తల్లి అనారోగ్యం కలిసివచ్చింది.– అంతే–

***

సూరమ్మ మంచంలోనే వుండిపోయింది. ఒక రోజు కళ్ళనీళ్ళతో '' ఒరేయ్. నన్నందరూ వదిలే శారు. నువ్వు నన్నే ఆశ్రమానికి పంపేయకురా'' అంది.

నారాయణకి జాలేసింది. విమల దీనంగా ఆమె వైపు చూసింది.

''ముసలివాళ్ళ గతం తవ్వి, వాళ్ళ మీద కక్ష సాధించటంలో ప్రయోజనం లేదు. ప్రేమా, గీమా పక్కనపెట్టి ఒక బాధ్యతగా వాళ్ళని కడతేర్చాలి.'' అనే భావం వారిద్దరి చూపుల్లో ఒకరికొకరికర్థమైంది. ★